Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు





ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 28 అక్టోబర్ 2026



“కిల్లర్” సినిమా వైవిధ్యంగా తెరకెక్కించారు

పూర్వాజ్, పూర్వాజ్, లీడ్ రోల్స్ లో నటిస్తున్న సెన్సేషనల్ సై థ్రిల్లర్ మూవీ “కిల్లర్”. ఈ చిత్రంలో మనీష్ గిలాడి, చంద్రకాంత్ కొల్లు, అయినాబత్తిన దశరథ మాధవ్, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను ధ్యానం నాన్నగారు ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్ పై పూర్వాజ్ , పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మిస్తున్నారు. ఉర్వీశ్ పూర్వజ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. “కిల్లర్” సినిమా ఈ నెల 30న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ రాబోతోంది. ఓవర్సీస్ లో “కిల్లర్” మూవీని ఓఎంజి పిక్చర్స్ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు డైరెక్టర్, ప్రొడ్యూసర్, యాక్టర్ పూర్వాజ్

‘వృషకర్మ’

జ్యోతి ఏపీ, తెలంగాణ, కర్ణాటక థియేట్రికల్ రైట్స్‌ను ఫ్యాన్సీ ధరకు సొంతం చేసుకున్న దిల్ రాజు



యువ సామ్రాట్ నాగచైతన్య ప్రతిష్టాత్మక మైథలాజికల్ థ్రిల్లర్ ‘వృషకర్మ’ ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 4న థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. ఎస్‌వీసీసీ, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై రూపొందుతున్న ఈ చిత్రాన్ని బాపినీడు సమర్పిస్తున్నారు. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ‘వృషకర్మ’ ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించేందుకు సిద్ధమవుతోంది.





‘పవర్‌పేట’ నుంచి

రితికా నాయక్

గ్రేస్‌ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్

సందీప్ కిషన్ హీరోగా, కృష్ణ చైతన్య రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ‘పవర్‌పేట’. విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నేతృత్వంలోని సక్సెస్‌ఫుల్ నిర్మాణ సంస్థ 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇంటెన్స్ క్యారెక్టర్లు, డ్రామాతో కూడిన పవర్‌ఫుల్ కథాంశంతో ఈ సినిమా రూపొందుతోంది. ఇప్పటికే మేకర్స్ సందీప్ కిషన్‌ను సేనాపతి రవిగా పరిచయం చేస్తూ పవర్‌ఫుల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ప్రేమ, గౌరవం, రాజకీయాల కలయికగా ఈ కథ ఉండబోతోందనే ఆసక్తిని ఆ గ్లింప్స్ కలిగించింది.

‘అలియాస్ రుక్మిణి’

నుంచి ‘రుక్కు రుక్కు రుక్మిణి’

రిలీజ్

బ్లాక్‌బస్టర్ సక్సెస్ ‘కోర్ట్ – స్టేట్ వర్సెస్ ఎ నోబడీ’ తర్వాత న్యాచురల్ స్టార్ నాని యునానిమస్ ప్రొడక్షన్స్ మరో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో రాబోతోంది. ‘అలియాస్ రుక్మిణి’ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నితిన్ హీరోగా నటిస్తుండగా, ‘దండోరా’ ఫేమ్ మురళీకాంత్ దేవసోత్ దర్శకత్వం వహిస్తున్నారు. దీప్తి గంటా నిర్మాణంలో ప్రేమ, హాస్యం కలగలిసిన కథతో రూపొందుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను మేకర్స్ ప్రారంభించారు. ఇందులో భాగంగా ఫస్ట్ సింగిల్ ‘రుక్కు రుక్కు రుక్మిణి’ లవ్ సాంగ్ ను విడుదల చేశారు.



కమెడియన్ రామచంద్రకు అండగా


నటుడు అయినాబత్తిన

మానవత్వాన్ని చాటుకున్న దశరథ..

‘కిల్లర్’ సినిమా విజయానికి రామచంద్ర శుభాకాంక్షలు

తెలుగు సినీ పరిశ్రమలో నటుడిగా తనదైన గుర్తింపు సంపాదించుకుంటున్న అయినబత్తిన దశరథ మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. ‘వెంకీ’ సినిమా ద్వారా ప్రేక్షకులకు సుపరిచితమైన కమెడియన్ రామచంద్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న దశరథ, ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

బ్రెయిన్ ట్యూమర్, పక్షవాతం సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతున్న రామచంద్రకు దశరథ ధైర్యం చెప్పారు. తోటి కళాకారుడి కష్టాన్ని అర్థం చేసుకుని, తన వంతు సహాయం అందించడం ద్వారా మానవత్వమే నిజమైన గొప్పతనమని చాటుకున్నారు.



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 28 అక్టోబర్ 2026





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 28 అక్టోబర్ 2026

నా "కెరీర్ పుస్తకం"లో మరో కొత్త అధ్యాయం!!

- ఇకపై నటనపైనే దృష్టి
- పాలిటిక్స్ జస్ట్ పార్ట్ టైమ్!
- కె. దివ్యవాణి చౌదరి



సినిమా రంగంలో "బాపు బొమ్మ"గా... టివి రంగంలో "పుత్తడిబొమ్మ"గా సుప్రసిద్ధురాలైన దివ్యవాణి... రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేశారు. మరోవైపు "పే బ్యాక్ టు సొసైటీ" అనే నినాదం స్ఫూర్తితో సమాజానికి తన వంతు సేవా కార్యక్రమాలు విరివిగా చేస్తున్నారు. అయితే ఇకపై రెట్టించిన ఉత్సాహంతో మళ్ళీ సినిమా రంగంపై దృష్టి సారించాలని దృఢ నిశ్చయం తీసుకున్నానని చెబుతున్నారు!



"పెళ్ళి పుస్తకం, ఎదురింటి మొగుడు – పక్కింటి పెళ్ళాం" వంటి చిరస్మరణీయ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో స్థిర స్థానం సంపాదించుకున్న దివ్యవాణి... "పుత్తడి బొమ్మ" టివి సీరియల్ తోనూ ఉర్రూతలూగించారు. అంతేకాదు... కన్నడలోనూ పలు చిత్రాల్లో నటించి... అక్కడి ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలైన ఈ అందాల భామ... కన్నడ అనర్గళంగా మాట్లాడతారు. ఈ పాన్ ఇండియా యుగంలో.. రెండు మూడు భాషల్లో పాపులారిటీ కలిగిన ఆర్టిస్టులకు దర్శకనిర్మాతలు పెద్ద పీట వేస్తున్న నేపథ్యంలో... దివ్యవాణి మళ్ళీ త్వరలోనే బిజీ ఆర్టిస్ట్ అవ్వడం తథ్యం!!



Telugu Cinema Daily e-Paper


Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 28 అక్టోబర్ 2026





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 /బుధవారం 28 అక్టోబర్ 2026

Presented By

UNIK LIFE

VENU KALYAN
BUSINESS GROWTH STRATEGIST

PRAGATHI RATNA
AWARDS 2026
CELEBRATING TELUGU PROGRESS

Congratulations!



THIS PRESTIGIOUS HONOUR IS PROUDLY PRESENTED TO

K.Devika & Pravallika

Woman Icon of Real Estate & Multi-Business Excellence Award

25th October 2026 | PBR Convention Hall, Hyderabad, Telangana

Organized by
VENU KALYAN
Business Growth Strategist
Founder, Uniklife Groups

Celebrity Chief Guest
SHRIYA SARAN
Indian Film Actress

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు





ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 28 అక్టోబర్ 2026

